# ఊర్కొండ మండలానికి 70 లక్షల నిధులు బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

## గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**ఊర్కొండ, వుదయం**

ప్రతినిధినాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండలం ఈరోజు ఊరుకొండ పేట గ్రామంలో సీసీ రోడ్ల భూమి పూజ చేసిన బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి లోని ఊరుకొండ మండలంలోని ఊరుకొండ పేట గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ పనుల కోసం పాలమూరు ఎంపీ డీకే అరుణ ఉర్కొండ పేట గ్రామానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడంతొ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ చేసి సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. అలాగే ఊరుకొండ పేట



సర్పంచ్ అబ్దుల్ రషీద్ ఉప సర్పంచ్ శ్రీను భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉరుకొండ పేట సర్పంచ్ అబ్దుల్ రషీద్. ఉప సర్పంచ్ శ్రీనివాసులు. మాజీ సర్పంచ్ శ్రీనివాసులు. వార్డ్ మెంబర్స్. రామాంజనేయులు. సాదేవు. తరుణ్. బిజెపి జిల్లా కౌన్సిలర్ మెంబర్ లక్ష్మారెడ్డి. ఊర్కొండ బీజేపీ మండల మాజీ అధ్యక్షులు ఆంజనేయులు బిజెపి. కాంగ్రెస్. కార్యకర్తలు మండల నాయకులు. ఉరుకొండ పేట ప్రజలు యువకులు, పాల్గొన్నారు.

# మూసీ తరహాలో మంజీరా నదిని కూడా రక్షించాలి

## ప్రత్యేక పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి: మెట్టు శ్రీధర్

**సంగారెడ్డి, వుదయం**



తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ,హైదరాబాద్‌లోని మూసీ నది ప్రక్షాళన మరియు సుందరీకరణ కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. అదే స్థాయిలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజల జీవనాధారమైన మంజీరా నదిని కూడా కాలుష్యం బారినుండి రక్షించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గోదావరి ఉపనది అయిన మంజీరా నది ఉమ్మడి మెదక్ జిల్లాలో లక్షలాది మంది ప్రజలకు సాగు మరియు తాగునీటి ప్రధాన ఆధారంగా ఉందని తెలిపారు భావిత రాలకు సాగు మరియు తాగునీటికి ఉపయోగపడే మంజీరా నదిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడిపై ఉందని ఆయన పేర్కొన్నారు.హైదరాబాద్ నగరంలోని నాలాల ద్వారా వచ్చే మురుగు నీరు మరియు పారిశ్రామిక సంస్థలు విడుదల చేసే రసాయన వ్యర్థాలు నక్కవాగు ద్వారా ఇస్మాయిల్ ఖాన్‌పేట్ పరిసర ప్రాంతాల్లో మంజీరా నదిలో కలుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కలుషిత నీరు చివరకు కామారెడ్డి జిల్లా పరిధిలోని నిజాం సాగర్‌లోకి చేరుతుందని, ఈ పరిస్థితి కొనసాగితే మంజీరా నది భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు.హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నప్పటికీ, హైదరాబాద్‌కు సమీపంలోనే ఉండి వేలాది ఎకరాలకు సాగునీరు మరియు లక్షలాది ప్రజలకు తాగునీరు అందిస్తున్న మంజీరా నది కాలుష్య సమస్యపై కూడా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.అదేవిధంగా, కాలుష్య ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం గతంలో పటాన్‌చెరులో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇప్పటికీ పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం భవనాలు నిర్మించడం సరిపోదని, కాలుష్య బాధితులకు తక్షణమే పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరుడికి జీవించే హక్కుతో పాటు స్వచ్ఛమైన పర్యావరణం పొందే హక్కు కూడా ఉందని గుర్తు చేశారు. అలాగే నీటి కాలుష్య నివారణ చట్టం–1974ను కఠినంగా అమలు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆయన అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మూసీ నది తరహాలోనే మంజీరా నది పరిరక్షణ కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని, లేదంటే మరోసారి గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించడానికి వెనుకాడనని మెట్టు శ్రీధర్ హెచ్చరించారు. మంజీరా నదిని కాలుష్యం బారినుండి రక్షించుకోవడం ప్రభుత్వంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.

# గృహ కార్మికుల హక్కుల కోసం మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశం

**సంగారెడ్డి, వుదయం**




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, మానఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ సహకారంతో సంగారెడ్డి మునిసిపాలిటీ పరిధిలో ఇండ్లల్లో పని చేస్తున్న గృహ కార్మికుల హక్కుల పరిరక్షణ మరియు వారి డిమాండ్ల సాధన కోసం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్వాన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, గృహ కార్మికులను సమాజంలో సమాన మనుషులుగా గుర్తించి వారికి గౌరవప్రదమైన స్థానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్యంగా జీవించే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు. ఇళ్లలో పనిచేస్తున్న గృహ కార్మికులకు కనీస వేతనాల చట్టం ప్రకారం వేతనాలు చెల్లించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గృహ కార్మికుల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు పోస్టుకార్డుల ద్వారా తమ వినతిని తెలియజేస్తున్నట్లు చెప్పారు. గృహ కార్మికుల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, అసెంబ్లీలో ఈ అంశంపై చర్చ జరగాలని కోరుతూ పోస్టుకార్డులు పంపిస్తున్నామని వివరించారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బాలల సంరక్షణ అధికారి రత్నం మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలను తీసుకొచ్చిందన్నారు. అయితే సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది మహిళలు ఇంకా హింసకు గురవుతున్నారని పేర్కొన్నారు. గృహహింస చట్టం, డయల్ 100, భరోసా, సఖి, నిర్భయ వంటి సేవలను మహిళలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ చట్టాలు మరియు సేవల ద్వారా మహిళలు తమ హక్కులను కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం గృహ కార్మికుల సంఘం అధ్యక్షురాలు నస్రిన్ బేగం మాట్లాడుతూ గృహ కార్మికులందరికీ యూనియన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం తమను అధికారికంగా కార్మికులుగా గుర్తించి, ప్రభుత్వ పథకాలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, వారాంతపు సెలవులు, ప్రసూతి ప్రయోజనాలు, పెన్షన్ మరియు డబుల్ బెడ్‌రూమ్ గృహాలు వంటి సంక్షేమ పథకాలు గృహ కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ గృహ కార్మికులు ర్యాలీ కూడా నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్వాన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డి, మేడ్వాన్ కోఆర్డినేటర్ శ్రీమతి స్వప్న, పార్కర్ కోఆర్డినేటర్ హఫీజ్, టౌన్ లెవెల్ నాయకులు మరియు సుమారు 300 మంది గృహ కార్మికులు పాల్గొన్నారు.

# రహదారి ఆక్రమణలు తొలగించండి..

## పాడి రైతులకు తీవ్ర ఇబ్బందులు– మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు కురుమ సంఘం వినతి

**గుమ్మడిదల, వుదయం:**

తాత ముత్తాతల కాలం నుంచి పశువులను మేపుకు తీసుకెళ్లేందుకు ఉపయోగిస్తున్న రహదారిని అక్రమంగా ఆక్రమించి మూసివేసిన ఘటనపై చర్యలు తీసుకోవాలని కురుమ సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యులు మాట్లాడుతూ.. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్లు 678, 679, 680, 681, 682, 683, 684, 694, 695, 696, 697, 698, 699లలో ఉన్న భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించారని ఆరోపించారు.ఈ భూమిని ఆక్రమించడమే కాకుండా, గ్రామ ప్రజలు, పాడి రైతులు దశాబ్దాలుగా ఉపయోగిస్తున్న రహదారికి కంచె వేసి మూసివేసినట్లు తెలిపారు. దీనివల్ల పాడి రైతులు తమ పశువులను మేతకు తీసుకెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే ఈ భూమి వెనుక ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లేందుకు రైతులకు దారి లేక అవస్థలు పడుతున్నారని వివరించారు.కోట్ల రూపాయల విలువైన ఈ భూమిని అక్రమంగా కబ్జా చేయడం వల్ల ప్రభుత్వ ఆస్తికి, సామాన్య



ప్రజలకు నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలను తొలగించాలని, లేని పక్షంలో రైతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కత్తుల రమేష్, కురుమ సంఘం అధ్యక్షుడు సప్పటి భాస్కర్, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, కల్పగురి మల్లేష్, సంఘం మల్లేష్, పాదాల ప్రసాద్, మాద నర్సింలు, కొత్త సుధాకర్, మాద యాదగిరి, దాసరి ఆంజనేయులు యాదవ్, రైతు సంఘం నాయకులు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు

## విద్యా భారతి హై స్కూల్ విస్తరణకు శ్రీకారం



**రామచంద్రాపురం, వుదయం**

రామచంద్రాపురం మండలంలోని విద్యా భారతి హై స్కూల్ బ్రాంచ్ లో అదనపు గదుల నిర్మాణానికి శనివారం శ్రీకారం చుట్టారు. పటాన్‌చెరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పనులను ప్రారంభించారు. భారతి విద్యా సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పాఠశాలలో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా సదుపాయాలు అందించాలనే ఉద్దేశంతో విస్తరణ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, సమితి అధ్యక్షుడు ఏ. దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆర్‌బి. అవధానులు, కార్యదర్శి గర్రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవి, సబ్ కమిటీ అధ్యక్షుడు ముకుంద రెడ్డి, ఎల్ఐజీ వీబీహెచ్ఎస్ స్కూల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, బీహెచ్ఈఎల్ వీబీహెచ్ఎస్ స్కూల్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లి కానుకగా పదివేల నగదు అందజేత రాచూరు సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్



**వెల్దండ, వుదయం**

మండల పరిధిలోని రాచూర్ గ్రామ సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్ పెళ్ళికానుకగా 10 వేల రూపాయలను శనివారం నూతన వధువు సంధ్య తల్లి దండ్రులకు అందజేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్ శ్రీనివాస్ సాయం చేస్తున్నారు దీంతో పలువురు గ్రామస్తులు అభినందిస్తున్నారు.ఈ కార్య క్రమంలో గ్రామ స్తులు గూళ్ల జంగయ్య రాస్కే జంగయ్య చెట్ల శ్రీశైలం కే,రామకృష్ణ గంగాధరి రమేష్ మదర్ మల్లయ్య సురేష్ రెడ్డి పాండు మల్లయ్య రవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి



**నారాయణపేట, వుదయం**

జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా చూడాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం పదో తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్, బ్రిలియంట్ హై స్కూల్ లోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్ళి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలైన తాగునీరు, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో వెంటిలేషన్ తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# పదో తరగతి విద్యార్థులకు కౌన్సిలర్ ఇంద్రసేన చేయూత

## రవాణా సౌకర్యంతో పాటు పరీక్షా సామాగ్రి పంపిణీ



**జిన్నారం, వుదయం**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు 15వ వార్డు కౌన్సిలర్ ఇంద్రసేన చేయూతనందించారు. మొదటిరోజు పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని స్వచ్ఛందంగా అందించి ప్రోత్సహించారు. సొంత నిధులతో రవాణా సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా పరీక్ష సామాగ్రిని అందించారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.
పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. మంచి ఫలితాలతో తల్లిదండ్రులు గురువుల పేరుతో పాటు మున్సిపాలిటీ పేరును రాష్ట్ర స్థాయిలో నిలపాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జిన్నారంలో సినిమా షూటింగ్ సందడి

**జిన్నారం వుదయం**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో 'లైఫ్' సినిమా షూటింగ్ రెండు రోజులుగా సందడిగా సాగింది. పలు కీలక సన్నివేశాలను చిత్ర యూనిట్ చిత్రీకరించింది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు శ్రీను మాట్లాడుతూ.. జిన్నారం పరిసరాల్లో షూటింగ్ జరుపుతున్నట్లు తెలిపారు. స్థానిక అకమ్మ చెరువు, రామాలయం వద్ద షూటింగ్ చిత్రీకరణ జరిగింది. చిత్రంలో హీరో సాయి చరణ్, హీరోయిన్లు మోనాలిసా భోంస్లే, దక్ష నటిస్తున్నారు. సినిమా షూటింగ్ జరుగుతుందని తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలి వచ్చి ఆర్టిస్టులను చూసేందుకు ఆసక్తి చూపించారు. సినిమా విశేషాలను చిత్ర బృందం అభిమానులతో పంచుకుంది.

# పదో తరగతి పరీక్షలు ఆత్మవిశ్వాసంతో రాసి విజయం సాధించాలి..

## గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్

**గుమ్మడిదల, వుదయం:**



పదో తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ప్రారంభమైన పరీక్షల సందర్భంగా ఆయన గుమ్మడిదల పురపాలక పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పరీక్షా కేంద్రానికి చేరుకున్న విద్యార్థులను పలకరించి, వారికి ధైర్యం చెబుతూ ఆల్ ది బెస్ట్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తొలి మెట్టువంటిదని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత చిత్తంతో ప్రశ్నాపత్రాన్ని చదివి సమాధానాలు రాయాలని సూచించారు. ఏడాది పొడవునా మీరు చేసిన కష్టమే మిమ్మల్ని విజయతీరాలకు చేరుస్తుంది. సమయ పాలన పాటిస్తూ ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని విద్యార్థులకు సూచించారు అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను గుర్తుంచుకుని క్రమశిక్షణతో పరీక్షలు రాసి మంచి గ్రేడ్లు సాధించాలని కోరారు. దీని ద్వారా తమ ప్రాంతానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, విష్ణువర్ధన్రెడ్డి, చింతల యాదగిరి, సీకేజీ యువసేన సభ్యులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చేవెళ్ల మున్సిపాలిటీలో 2026-2027 ₹10.29 కోట్ల బడ్జెట్ సమావేశం

**చేవెళ్ల, వుదయం**




చేవెళ్ల మున్సిపాలిటీలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను శనివారం నిర్వహించిన పాలకమండలి సమావేశంలో ప్రవేశపెట్టారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా, ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మున్సిపాలిటీకి 2026–27 సంవత్సరానికి సుమారు ₹10.29 కోట్ల అంచనా బడ్జెట్ ప్రతిపాదించారు.ఇందులో డిపాజిట్లు ₹9 లక్షలు, గ్రాంట్లు ₹2.04 కోట్లుగా అంచనా వేశారు. ముఖ్య ఖర్చులుబడ్జెట్‌లో వివిధ విభాగాలకు కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి:జీతాలు: ₹2.45 కోట్లుఅభివృద్ధి పనులు: ₹1.52 కోట్లుపారిశుధ్య ఖర్చులు: ₹80 లక్షలు విద్యుత్ ఛార్జీలు: ₹16 లక్షలువన మహోత్సవం చెల్లింపులు: ₹78.95 లక్షలు రుణ చెల్లింపులు: ₹1.50 లక్షలు గ్రాంట్ల ఖర్చు: ₹2.04 కోట్లు ఇతర పరిపాలనా ఖర్చులు: ₹2.13 కోట్లు ఈ బడ్జెట్‌లో సుమారు ₹33.50 లక్షల మిగులు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ సమావేశంలో కమిషనర్ వెంకటేశం వైస్ చైర్‌పర్సన్ రాములు గౌడ్, కౌన్సిల్ సభ్యులు, అకౌంట్స్ ఆఫీసర్ కృష్ణయ్య, మేనేజర్ నరేందర్, మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు అధికారులు పాల్గొన్నారు.

# పేట జిల్లాలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు

**నారాయణపేట, వుదయం**



నారాయణపేట జిల్లా కేంద్రం లో జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన జెండా పతాక ఆవిష్కరణ కార్యక్రమం ను శనివారం ఘనంగా నిర్వహించారు. నారాయణపేట ఇంచార్జ్ పవన్ కుమార్, రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడానికి నారాయణపేట జిల్లా కేంద్రం లో మొదటి సారిగా జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించినట్లు తెలిపారు. ఇక్కడ ఉన్న మెగా ఫ్యాన్స్ అభిమానులు విష్ణు, పోషల్ సురేష్ పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన వెంకటేష్ కృష్ణ, అశోక్, రామకృష్ణ ఎంతో కష్టపడి ఒక అడుగు ముందుకు వేసి మెగా అభిమానులను జనసైనికులను ఏకతాటిపైకి తెచ్చి ఈ రోజు ఆవిర్భావ దినోత్సవం ఇంత పెద్ద పండుగలగా జరగడానికి కారణం అయ్యారు అని వారిని అభినందించారు. అధ్యక్షులు పుష్కర కాలం పాటు ప్రజా సమస్యలపైన పోరాడి ప్రజల మన్ననలను పొంది ఎన్డీయే కూటమి ప్రభుత్వం లో భాగస్వామ్యం అయ్యారు అని గుర్తు చేశారు. మనమంతా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని మన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను నారాయణపేట జిల్లా వ్యాప్తంగా తీసుకువెళ్లాలని అందరి పైన బాధ్యత ఉందని అన్నారు. కార్యక్రమం లో జనసేన యువకులు అభిమానులు పాల్గొన్నారు. త్వరలో జనసేన పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు.

# భక్తిశ్రద్ధలతో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన



**జిన్నారం, వుదయం**

గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డ్ లో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ దశ లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సర్వ మానవాళిపై అమ్మవారి కృపా కటాక్షాలు ఉండాలని చైర్మన్ ఆకాంక్షించారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి నాయకులు శ్రీనివాస్ రెడ్డి ఆలయం నిర్వాహకులు సి కేజీ యువజన సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూప్ మహిళలు కట్టెలతో పరస్పర దాడులు

**జోగిపేట్, వుదయం**



శనివారం జోగుపేట పంచముఖి హనుమాన్ ఆలయం వద్ద ద్వాక గ్రూప్ మహిళలు కర్రెలతో దాడి చేసుకున్న సం చోటుచేసుకుందిగత కొన్ని నెలల నుండి డ్వాక్రా గ్రూప్ కు చెందిన డబ్బులను కొంతమంది సభ్యులు కట్టడం లేదని ప్రశ్నించినందుకు సభ్యులు 20వేల రూపాయలు పూర్తిగా ఇచ్చామని వారు ఇవ్వలేదని డ్వాక్రా గ్రూప్ లీడర్ మధ్య వాగ్వాదం పెరిగి కట్టెలతో పరస్పర దాడులకు పాల్పడ్డారు ఈ ఘటనలో సభ్యురాలి తల్లి అని చూడకుండా కట్టెలతో తలపై మోదారు ఘటనను చూసిన ప్రజలు 100 డయల్ చేసి పోలీసులను ఫిర్యాదు ఇవ్వడంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఇరువురిని అదుపులోకి తీసుకొని చికిత్స మేరకు జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# రంజాన్ సందర్భంగా బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తుల పంపిణీ..

**రామచంద్రాపురం, వుదయం**



పటాన్‌చెరు నియోజకవర్గం భారతినగర్ డివిజన్ పరిధిలోని బాంబే కాలనీ మసీదులో శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం సోదరులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరుల కుటుంబాలకు దుస్తులు అందజేశారు.మసీదు సదర్ సమద్, ఖలీల్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదర భావం, దానం, సహకారం వంటి విలువలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రతి ఏడాది పేదలకు సహాయం చేయడానికి తాము ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్ యాదవ్, మైనారిటీ నాయకులు ఘౌస్, అజీముద్దీన్,కుతుబుద్దీన్,జాకీర్,షకీల్, జావిద్, బాబా, శ్యామ్, జైపాల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.

## బోరు మోటార్ ను ప్రారంభించిన కౌన్సిలర్ శిరీష నవీన్..



మెట్ పల్లి మార్చి,14(వుదయం ప్రతినిధి): మెట్పల్లి పట్టణ బంటు పేట మాల సంఘ భవనంలో నూతన బోరు మోటార్ ను 14వ వార్డు కౌన్సిలర్ ధోనికెల శిరీష నవీన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు మాల సంఘ భవనంలో పాత బోర్ మోటర్ చెడిపోవడంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కౌన్సిలర్ ధోనికెల శిరీష నవీన్ నూతన మోటార్ ఏర్పాటు చేయగా శనివారం దానిని టెంకాయ కొట్టి ప్రారంభించారు అనంతరం బంటు పేట మాల సంఘ సభ్యులు మహిళలు కౌన్సిలర్ దంపతులను సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బిట్లుగు కార్తీక్ కారం నరేష్ గుమ్మడి విక్రమ్ కంబ అశోక్ కంబ నాగరాజు బొలుమల్ల సుమన్ కారం కిషోర్ బొల్లుమల కిరణ్ రాజేందర్ మహిళా సంఘ సభ్యులు దొంగేరి విజయ పొట్ట లలిత కారం రజినీ లక్ష్మీ రాసమొల్ల రాజమణి బోల్లమల్ల దివ్య కారం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెంకన్న ఆలయం మాదిరిగా కొండగట్టు అంజన్న ఆలయాన్ని తీర్చిదిద్దుతా...

**– కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి**

జగిత్యాల మార్చి 14 (వుదయం ప్రతినిధి) తిరుమల వెంకన్న ఆలయ మాదిరిగా కొండగట్టు అంజన్న ఆలయాన్ని తీర్చిదిద్దుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు శనివారం కరీంనగర్ నుండి కొండగట్టుకు పాదయాత్ర చేస్తున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఈ మేరకు హామీ ఇచ్చారు గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పక్షాన గెలిచిన వారిని తీసుకొని కొండగట్టుకు పాదయాత్ర చేస్తానని మొక్కుకున్న నేపథ్యంలో ఆయన భారీగా పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు ఎన్నికల్లో గెలుపొందిన నాయకులను వెంట తీసుకొని పాదయాత్ర ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం కొండగట్టుకు పవన్ కళ్యాణ్ భార్య నిధులు కేటాయించిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆంధ్రాలో డబ్బులు ఇయ్యండి సర్కార్ ఉండడం వల్ల కొండగట్టుకు నిధులు వచ్చాయని తెలిపారు కొండగట్టులో ఇంకా కళ్యాణ మండపాలు గెస్ట్ హౌస్ లో భోజనశాలలతో పాటు కనీస వసతుల కొరత స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు కొండగట్టును మరింత గొప్పగా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ హిందూ ధర్మాన్ని హేళన చేస్తూ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు సదర్ ఎమ్మెల్యే పై వెంటనే క్రిమినల్ కేసు నమోదు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించాడు హిందూ ధర్మాన్ని అవహేళన చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు చప్పట్లు కొడుతూ వినోదం చూస్తున్నట్లుగా ప్రవర్తించడం భారీ మత ద్వేషానికి నిదర్శనం అని విమర్శించారు.

బండి సంజయ్ పాదయాత్రకు వేలాదిగా కార్యకర్తలు నాయకులు పార్టీ అభిమానులు తరలివచారు వారికి గ్రామ గ్రామాన ప్రజలు మజ్జిగ నీరు అందించారు.

## పెన్షనర్ల నేత పబ్బా శివానందం జన్మదిన వేడుకలు...



కోరుట్ల మార్చి 14 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం 78 వ జన్మదిన వేడుకలు ఆదివారం కోరుట్ల పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘాల కోరుట్ల డివిజన్ సహాయ అధ్యక్షులు చిలుక గంగారాం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా నాయకులు పి హన్మంత్ రెడ్డి గౌరిశెట్టి విశ్వనాథం బొల్లం విజయ్ పూసాల అశోక్ రావు ఎండి యాకూబ్ లు పాల్గొన్నారు ఈ సందర్బంగా వయోవృద్ధుల సంరక్షణ చట్టం పై అవగాహన సదస్సు విశిష్ట సీనియర్ సిటిజన్లకు పెన్షనర్లకు సన్మానాలు నిర్వహిస్తామని తెలిపారు

## 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్...

**- డాక్టర్ చిట్నేని రఘు**



కోరుట్ల మార్చి 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలో 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ముఖ్యమైన దశ అని అన్నారు విద్యార్థులు భయం ఆందోళనలకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు ఇప్పటివరకు చేసిన కృషి సాధనపై నమ్మకం ఉంచుకుని ప్రశాంతంగా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ధైర్యం చెప్పి ప్రోత్సహించాలని కోరారు కోరుట్ల నియోజకవర్గంలోని 10వ తరగతి విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రుల పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలుకే...!



జగిత్యాల మార్చి 14 (వుదయం ప్రతినిధి) వృద్ధ తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లా లోని జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి డివిజన్లలోని వివిధ మండలాలకు చెందిన వృద్ధులు చేసిన ఫిర్యాదులపై వారి కొడుకులను కోడళ్ళను పిలిపించి వృద్ధ తల్లిదండ్రులను పోషించకుండా వేధింపులకు నిరాధరణకు గురి చేస్తే సంబందించిన ఆర్డీవోలు 6 మాసాల జైలు శిక్ష తో పాటు తల్లిదండ్రుల నుంచి తీసుకున్న ఆస్తులను తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట పట్టా మార్పిడి చేయించడం జరుగుతుందని ఆ కొడుకులను కోడళ్ళను హెచ్చరించారు జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి డివిజన్ల లో కొందరికి పడ్డ జైలు శిక్షలను వివరించారు అనంతరం వారు స్టాంప్ పేపర్ పై ఒప్పంద పత్రాలు రాసిచ్చి తల్లి దండ్రులను వెంట తీసుకెళ్లారు.

ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు పి సి హన్మంత్ రెడ్డి పి అశోక్ రావు బొల్లం విజయ్ కోశాధికారి వి ప్రకాష్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎండి యాకూబ్ సత్యనారాయణ మానాల కిషన్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జెల బుచ్చి రెడ్డి లు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు...

**– పరీక్షా కేంద్రాలను సందర్శించిన అధికారులు**

జగిత్యాల మార్చి 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో జరుగుతున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 2026 లో భాగంగా తేదీ 14 3 2026 శనివారం మొదటి రోజు తెలుగు పేపర్ ఒకటి 68 రెగ్యులర్ పరీక్షా కేంద్రాలలో మొత్తం 12684 మంది విద్యార్థులకు గాను 12673 మంది విద్యార్థులు హాజరవగా 11 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు రెగ్యులర్ విద్యార్థుల హాజరు 99. 91 శాతం సప్లమెంటరీ విద్యార్థులకు సంబంధించి ఒక పరీక్షా కేంద్రంలో 12 మంది విద్యార్థులకు గాను 12 మంది విద్యార్థులు హాజరయ్యారు 100 శాతం విద్యార్థులు హాజరయ్యారు శనివారం జిల్లా అదనపు కలెక్టర్ రెండు పరీక్షా కేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు 7 పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి 6 పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ పరీక్షల జిల్లా సహాయ పరిశీలనాధికారి 3 పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ 20 పరీక్షా కేంద్రాలను సందర్శించారు శనివారం ప్రారంభమైన పరీక్ష ప్రశాంతంగా నిర్వహించడమైనది

## నేతివానిపల్లి గ్రామ శివారులో రోజుకు ఒక జంతువు బలవుతున్న

**– పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు**



గద్వాల మార్చి 14 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నేతివానిపల్లి గ్రామ శివారులో గత నెల రోజుల నుండి ఊర్ల పక్క ఉన్న పొలాలలో పశు వులను ఇప్పటివరకు 8 నుండి 10 జంతువులను తిన్న కూడా అది పులినా లేక వేరే జంతువా అన్నది ఇప్పటి వరకు నిర్ధారణ కాలేదు. ఫారెస్ట్ ఆఫీసర్లు మధ్యాహ్నం రావడం పదిమందిని వెంటేసుకొని తిరగడం తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారు. గ్రామ సర్పంచు కూడా ఫారెస్ట్ అధికారులను ఇప్పటి వరకు సిసి కెమెరా గాని బోన్స్ గాని ఏర్పాటు చేయకుండా ఏం చేస్తున్నారని గట్టిగా ప్రశ్నించాలని గ్రామస్తులు అంటున్నారు. కాబట్టి జిల్లా కలెక్టర్ వారిపై గట్టిగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నారు. గ్రామ ప్రజలు భయ ఆందోళనతో బిక్కు బిక్కు అంటున్న పొలాలకు పోవాలన్న, పొలాలకు మోటాంనీళ్ల పెట్టడానికి కూడా భయభంత్రులకు గురవుతున్నారు.

# ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ మరింత పటిష్టం దిశగా అడుగులు



ఖమ్మం మార్చి 14 (వుదయం బ్యూరో): అనంతరం మాట్లాడుతూ... ఆటో కార్మికులు సమాజానికి కీలక సేవలు అందిస్తున్నారని, వారి సంక్షేమం కోసం కార్మిక సంఘాలు బలంగా ఉండాలని ఆయన అన్నారు. BRTU ఆటో యూనియన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి పని చేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పరచాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఆటో కార్మికులకు అనేక హామీలు ఇచ్చినా, ఇప్పటివరకు వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పగడాల నాగరాజు విమర్శించారు. ఆటో కార్మికుల సంక్షేమం, భీమా, రుణ సదుపాయాలు, పార్కింగ్ స్థలాల వంటి సమస్యలపై సరైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ కార్మికుల పక్షాన నిలబడుతుందని, ఆటో కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గం ఐక్యంగా పని చేస్తూ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని పగడాల నాగరాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో BRTU జిల్లా నాయకులు ఎండివై పాషా, BRTU ఆటో యూనియన్ జిల్లా నాయకులు షేక్ సత్తార్ మియా, దడవాయి సంఘం అధ్యక్షులు కుమార్, ఆటో ట్యాలీ యూనియన్ అధ్యక్షులు స్వామి, BRTU జిల్లా నాయకులు షేక్ కలీం, జిల్లా నాయకులు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు జానీ భాయ్, రైతుబజార్ అడ్డా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాకిటి సత్యం రెడ్డి ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందయ్య



కోరుట్ల మార్చి 14 (వుదయం ప్రతినిధి) ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స అనంతరం మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో గల తన నివాసంలో రెస్ట్ తీసుకుంటున్న కిసాన్ కాంగ్రెస్ సర్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డిని శనివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య వాకేటి సత్యం రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ మూల్యాంకన ప్రారంభం...



జగిత్యాల మార్చి 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కే ఎన్కే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 15 3 2026 ఆదివారం నుండి మొదటి విడత మూల్యాంకనం ప్రారంభం అవుతుందని క్యాంప్ ఆఫీసర్ బి నారాయణ తెలిపారు మొదటి విడతలో ఆంగ్లం తెలుగు హిందీ గణితం రాజనీతి శాస్త్రం (సివిక్స్) మొదలైన సబ్జెక్టులలో మూల్యాంకనం ప్రారంభించబడుతుంది వివిధ కళాశాలకు చెందిన అధ్యాపకులు వారి కళాశాల లాగిన్ నుండి అపాయింట్మెంట్ ఆర్డర్ డౌన్లోడ్ చేసుకొని ప్రిన్సిపాల్ ద్వారా రిలీవింగ్ ఆర్డర్ తీసుకొని మూల్యాంకన కేంద్రంలో ఉదయం 10 గంటలకు రిపోర్టు చేయవలసిందిగా సూచించడమైనది నాట్ ఎగ్జామినర్ ఆర్డర్ కళాశాల లాగిన్ లో లేని పక్షంలో క్యాంప్ ఆఫీసర్ను సంప్రదించవలసిందిగా బి నారాయణ తెలియజేశారు మూల్యాంకన విధులలో ఎవరికి మినహాయింపు లేదని ఆర్డర్స్ వచ్చిన ప్రతి ఒక్కరూ విధులలో చేరవలసిందిగా టిజిబిఐఈ నిబంధనల ప్రకారం విధులలో పాల్గొనని వారిపై చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మధిరలో గ్లాకోమా అవగాహన ర్యాలీ.



మధిర,మార్చి 14 వుదయం ప్రతినిధి: ప్రపంచ గ్లాకోమా వారోత్సవాల సందర్భంగా మార్చి 8,14 గ్లాకోమా వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మధిర పట్టణంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అంబేద్కర్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ రోడ్ ఫ్లైఓవర్ వరకు జరిగింది.

ఈ కార్యక్రమానికి ఏరియా హాస్పిటల్ మధిర సూపరింటెండెంట్ డా. అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ మధిర ఆప్తాల్మాలజిస్టు డా.రాజశేఖర్, పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా.పృథ్వి,సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, హెచ్ఈఓ గోవింద్,సూపర్వైజర్లు సుబ్బలక్ష్మి,లంక కొండయ్య పాల్గొన్నారు.రిటైర్డ్ ఆయుష్ వైద్యులు డా.అనంతయ్య, ఆశావర్కర్లు మరియు అంగన్వాడీ సిబ్బంది కూడా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్లాకోమా కంటి చూపును నెమ్మదిగా దెబ్బతీసే ప్రమాదకర వ్యాధి అని తెలిపారు.

ముఖ్యంగా 40 సంవత్సరాల పైబడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముందుగానే గుర్తించి చికిత్స పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు ఏరియా హాస్పిటల్ మధిర సంయుక్తంగా నిర్వహించారు.

## చండూరు మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం



చండూరు, మార్చి13 (వుదయం విలేఖరి): ఇటీవల జరిగిన చండూరు పురపాలక ఎన్నికల్లో ఘన విజయం సాధించి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన డా. కోడి శ్రీనివాసులు మరియు కౌన్సిలర్‌గా ఎన్నికైన కోడి సుష్మ వెంకన్నలను వారి తోటి విద్యార్థులు అయిన ఎస్ఎస్సీ 1992–93 బ్యాచ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.అదే కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ ను కూడా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులతో కలిసి గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజాసేవ కోసం వినియోగించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాటల వెంకన్న, వర్కాల కృష్ణ, మొండికత్తి నర్సింహా, శ్రీనివాస్ రెడ్డి, పోలేని నర్సింహా, ఉపేందర్ రెడ్డి, భూతరాజు ఆంజనేయులు, కారింగు బిక్షం, నర్సింహా చారి, లింగస్వామి, తడకమల్ల శ్రీధర్, కటకం శ్రీనివాస్ రెడ్డి, కారింగు రాజు, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు

**– ఎస్పీ నరసింహ**



సూర్యాపేట, మార్చి 14(వుదయం): జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని జిల్లా ఎస్పీ కె. నరసింహ తెలిపారు. గృహ అవసరాలు మరియు మెడికల్ అత్యవసర పరిస్థితుల కోసం జిల్లాలో గ్యాస్ సిలిండర్లు తగినంతగా నిల్వల్లో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. గ్యాస్ కొరతపై అపోహలు సృష్టించవద్దని సూచించారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ప్రాంతాల్లో వినియోగదారులు 25 రోజులకు ఒకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకసారి గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని అధికారులు సూచించారు. అవసరానికి మించి గ్యాస్ నిల్వలు ఉంచడం లేదా అక్రమంగా విక్రయించడం జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గుండ్రపల్లిలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



చండూరు, మార్చి13 (వుదయం విలేఖరి): చండూరు మండలంలోని గుండ్రపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఉత్సాహంగా కొనసాగుతోంది. శిబిరంలో భాగంగా శుక్రవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో పర్యటించి పచ్చదనం, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం, చెట్లు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గన్‌శ్యామ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి శిబిరాలు విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, కళాశాల సిబ్బంది బాలసైదులు, శ్రీనివాస్ ,వెంకటేశ్వర్లు, పద్మజ, జ్యోతి ,సునీత, ప్రమీల, సంధ్య, వెంకన్న తో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ద్రోహి తుంగతుర్తి ఎమ్మెల్యే... హిందువులకు క్షమాపణలు చెప్పాలి...



జగిత్యాల మార్చి 14 (వుదయం ప్రతినిధి) తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వేద ఆశీర్వచనం చేసిన బ్రాహ్మణులపై బూతు పదాలు వాడాడని హిందువులకు క్షమాపణలు చెప్పాలని అఖిల బ్రాహ్మణ సేవా సంఘం జగిత్యాల శాఖ డిమాండ్ చేసింది శనివారం తాసిల్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గాంధీభవన్లో 12వ తేదీన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణకు ఎస్సీ సెల్ చైర్మన్ గా పదవి ప్రమాణ స్వీకారం జరిగిన సభలో బ్రాహ్మణులు మానకొండూరు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం చేశారన్నారు ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ బాపనోళ్ళు చదివిన మంత్రాల్లో లం.. కొడుకు లాంటి బూతు పదాలు పలికారని ఇది యావత్ హిందువులను అవమానించడమేనన్నారు ఈ సభలో అడ్లూరి లక్ష్మణ్ పొన్నం ప్రభాకర్ తదితర మంత్రులు పలువురు దళిత ఎమ్మెల్యేలు పాల్గొన్నారని బహిరంగంగా వేదమంత్రాల అర్థం తెలుసుకోకుండా వేద ఆశీర్వచనం చేసిన బ్రాహ్మణులను పరుష పదజాలంతో ఆయన మాట్లాడడం సరి కాదని అన్నారు సర్వేజనా సుఖినోభవంతు అంటూ వేద ఆశీర్వచనం చేసి శతమానం భవతి లాంటి వేదవాక్కులు పలికిన బ్రాహ్మణులను వేదాలను కించపరిచే విధంగా మాట్లాడాన్ని ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు తుంగతుర్తి ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సభలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు కూడా వింటూ ఉండగా ఇలాంటి పరుష పదాలు వాడిన వ్యక్తిని ఎవరు కూడా అడ్డుకోలేకపోవడం ఇది హిందువుల దౌర్భాగ్యం అని ఆవేదన వ్యక్తం చేశారు ఏ మతంలో అయినా ఆశీస్సులు అందజేసేటప్పుడు తిట్ల పురాణం ఉండదని అన్ని మతాలు మంచినే బోధిస్తాయని తుంగతుర్తి ఎమ్మెల్యే తెలుసుకుంటే బాగుంటుందన్నారు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి తాము వెనుకాడమని కరాకండిగా తెలిపారు ప్రతి బ్రాహ్మణుడు లోకాన సమస్తా సుఖినోభవంతు అందరూ బాగుండాలని ప్రతినిత్యం కోరుకుంటారని అలాంటి బ్రాహ్మణులను దుర్భాషలాడడం తుంగతుర్తి ఎమ్మెల్యేగా ఆ పదవికి ఆయన అనర్హుడని ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు మౌనంగా ఉంటే వారందరు హిందూ ధర్మానికి వ్యతిరేకులని ముద్రపడే అవకాశం ఉందని ఇది గుర్తుంచుకోవాలని హెచ్చరించారు ఎవ్వరైనా తమ పదవిని చూసుకొని నోటికొచ్చినట్లు మాట్లాడితే వాళ్లకు సరియైన బుద్ధి చెప్పే సామర్థ్యం తమకుందని బ్రాహ్మణ సంఘం నాయకులు మరోసారి హెచ్చరించారు ఇదిలా ఉండగా ఆది జాంబవ పరియోజన ప్రాంత ప్రముఖ అలగుర్తి లక్ష్మీనారాయణ బ్రాహ్మణ సంఘ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ మాట్లాడుతూ బీసీ సీ గ్రూపుకు చెందిన వ్యక్తి తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ ఎస్సీ సర్టిఫికెట్ తో ఎమ్మెల్యేగా గెలుపొందారని మొట్టమొదట ఆయన రాజీనామా చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు దీనివల్ల దళిత జాతికి నష్టం జరుగుతుందని పేర్కొన్నారు వేదాల అర్థం తెలుసుకొని మాట్లాడాలని మందుల సామెల్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మోతె ఉమాకాంత్ శర్మ నాయకులు సిరిసిల్ల రాజేందర్ శర్మ సురేష్ శర్మ సంగనభట్ల గుండయ్య శర్మ మేడిపల్లి శ్రీనివాస్ శర్మ నేరెళ్ల శ్రీనివాస్ చారి మెట్ట కిరణ్ భాస్కర్ శర్మ కొత్తపల్లి శ్రీనివాస్ శర్మ గుండి శ్రీనివాస్ శర్మ కొత్తపెల్లి రాజశేఖర్ రుద్రాంగి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నుండి కొండగట్టు దాకా పాదయాత్ర చేసిన చేసిన బిజెపి బూత్ అధ్యక్షులు చిందం అంజి..



కరీంనగర్ మార్చి 14 (వుదయం ప్రతినిధి): బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ శనివారం రోజున తలపెట్టిన అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం శ్రీ మహాశక్తి దేవాలయానికి బిజెపి శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. శ్రీ మహాశక్తి దేవాలయం నుండి ప్రారంభమైన ఈ మహా పాదయాత్ర కొండగట్టు దాకా కొనసాగింది. అయితే కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ ఆలుగునూరు పరిధిలోని (శ్రీ వెంకటేశ్వర కాలనీ) 133 పోలింగ్ బూత్ అధ్యక్షులు చిందం అంజి శనివారం రోజున జరిగిన అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం ఇంటి నుంచే పాదయాత్ర మొదలుపెట్టారు. అలుగునూరుకు శివారులో ఎల్ఎండి కాలనీకి సమీపంలో నివసించే చిందం అంజి ఉదయాన్నే స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకొని అక్కడినుండి పాదయాత్రగా శ్రీ మహాశక్తి దేవాలయానికి వచ్చారు. తదనంతరం మహాశక్తి దేవాలయం నుండి ప్రారంభమైన యాత్రలో పాల్గొని కొండగట్టు దాకా పాదయాత్ర చేసి అంజన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు చిందం అంజి మాట్లాడుతూ కరీంనగర్ మేయర్ పీఠం బిజెపి కైవసం చేసుకుంటే పాదయాత్రతో వచ్చి ఆంజనేయ స్వామి మొక్కు తీర్చుకుంటానని ప్రకటించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అడుగులో అడుగు వేయాలనే ఉద్దేశంతో ఇంటి నుంచే పాదయాత్ర మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు.

# అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటి



దమ్మపేట మార్చి 14 (వుదయం ప్రతినిధి ): దమ్మపేట మండలం గడుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైన విద్యార్థులను శనివారం బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పరామర్శించి విద్యార్థుల ఆరోగ్య వివరాలను అక్కడ ఉన్న వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనశాలను పరిశీలించి విద్యార్థులకు అందజేసే నిత్యవసర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి వారిని మీ కన్నబిడ్డ లాగా చూసుకోవాలని వార్డెన్ కు, మిడ్ డే మీల్స్ వర్కర్లకు సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 90 పాఠశాలలో గత కొద్ది నెలలుగా 127 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం వందలాది మంది పైగా విద్యార్థులు అస్వస్థతకు గురికావడం, సంక్షేమ హాస్టళ్ల అధ్వాన పరిస్థితికి అద్దం పడుతుందని విమర్శించారు. అలానే మన అశ్వారావుపేట నియోజకవర్గంలో కూడా దాదాపు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు, వారి ప్రాణాలు అంటే ఈ ప్రభుత్వానికి లెక్క లేకుండా పోతున్నాయని అన్నారు.

# కోదాడలో అక్రమ గ్యాస్ సిలిండర్ల భండారం బట్టబయలు

– 42 సిలిండర్లు స్వాధీనం



కోదాడ మార్చి 14(వుదయం): కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ సిలిండర్లను సివిల్ సప్లై అధికారులు స్వాధీన పరచుకున్నారు. కృష్ణారెడ్డి ఇంటి వద్ద నిర్వహించిన తనిఖీలలో మొత్తం 42 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు పట్టుబడ్డాయి. డొమెస్టిక్ సిలిండర్లలోని గ్యాస్‌ను చిన్న సిలిండర్లలోకి కన్వర్ట్ చేస్తున్న పరికరాలను కూడా అధికారులు స్వాధీన పరచుకున్నారు. ఈ ఘటనపై సివిల్ సప్లై అధికారులు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించారు. స్వాధీనపరచుకున్న గ్యాస్ సిలిండర్లను శ్లోక్ గ్యాస్ గోదాంకు తరలించినట్లు అధికారులు తెలిపారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ ఉంచడం, ఇతర సిలిండర్లలోకి మార్పిడి చేయడం చట్ట విరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# పటేల్ గూడ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ..



అమీన్పూర్ ,మర్చి 14(వుదయం): బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్ గూడ బీహెచ్ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అల్లా కృపతో ప్రపంచంలో శాంతి నెలకొని.. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు ఇక్బాల్, శ్రీకాంత్, యునుస్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల ఆర్థిక అభ్యున్నతికి కృషి. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

– తెల్లాపూర్‌లో ఈద్ కా తోఫా పంపిణీ



రామచంద్రాపురం, మార్చి 14(వుదయం): పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనార్టీల ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని మే ఫెయిర్ సమీపంలోని దర్గాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మైనార్టీ సోదరులకు ఈద్ కా తోఫా లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మైనార్టీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా, తన స్వంత నిధులతో కూడా నిరుపేద మైనార్టీలను ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో ఈద్గాలు, మసీదులు, ఆశూర్ ఖానాల నిర్మాణానికి సహాయం అందిస్తున్నామని, భవిష్యత్తులో కూడా మైనార్టీలకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# నర్సరీ సందర్శించిన ఎంపిడిఓ, పంచాయతి పాలక వర్గ సభ్యులు



దమ్మపేట మార్చి 14 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 99 రోజుల పాటు చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నర్సరీల నిర్వహణ, పచ్చదనం పెంపుదలపై ప్రత్యేక దృష్టి సారించి నర్సరీ లో కొత్త మొక్కల పెంపకం, దానికి తగ్గ వనరుల గురించి దమ్మపేట గ్రామ పంచాయతీ నర్సరీను ఎంపిడిఓ రవీందర్ రెడ్డి శనివారం తనిఖీ చేసి, సెక్రెటరీ, పంచాయతి పాలక వర్గ సభ్యులకు సూచనలు చేశారు. వేసవి కాలం నర్సరీలలో మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉందని, మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీళ్లు పట్టించాలని అన్నారు. పూల మొక్కలు గులాబీ, మందార, తంగేడు పండ్ల మొక్కలు చింత, వాకాయ, పనస, మరియు గానుగ, మునగ మొదలగు మొక్కలను పెంచుతున్న నర్సరిలో జామ, సపోట మొక్కలను కూడా పెంచాలని పాలక వర్గ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, సెక్రటరీ బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బత్తుల సాయి, ఫీల్డ్ అసిస్టెంట్ గొల్లపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

# వీర హనుమాన్ విజయాత్ర కరపత్రాలు ఆవిష్కరణ....



కోరుట్ల మార్చి 14 (వుదయం ప్రతినిధి): ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహించే వీర హనుమాన్ విజయయాత్ర ని గత 9 సంవత్సరాలుగా కోరుట్ల లో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమాన్ని ఈ సంవత్సరం మార్చ్ 28 వ తేదీన నిర్వహించడానికి సంబంధించిన కరపత్రాలను స్థానిక వాసవి కల్యాణ మండపంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బజరంగ్ దళ్ నేతలు మాట్లాడుతూ హిందువుల ఐక్యతను చాటే విధంగా ఈ వీర హనుమాన్ విజయయాత్ర కార్యక్రమంలో ప్రతి హైందవ వీరుడు పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు ఇట్టి కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఏబీవీపీ అన్ని హిందూ సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ.



మధిర మార్చి 14, వుదయం ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కానుక ప్రకటించటం జరిగింది. శనివారం మధిర పట్టణంలో రెండో డివిజన్ నందు మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, డివిజన్ కౌన్సిలర్ బాణావత్ వెంకటరమణ నాయక్ పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని,అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ అధ్యక్షుడు షేక్ బాజీ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ షన్ను,ముస్లిం మత పెద్దలు పఠాన్ యూసుఫ్, షేక్ నన్నేవాలి,షేక్ గౌసుద్దీన్, ఖాదర్ జిలాని,రియాజుద్దీన్, సయ్యద్ సాదిక్ కాంగ్రెస్ నాయకులు సజ్జా ప్రసాద్,సజ్జ హరికృష్ణ,శ్రీలక్ష్మి,కందుల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మున్సిపాలిటీలో బడ్జెట్ సమావేశం

– ఎమ్మెల్యే కాలే యాదయ్య అభివృద్ధి పనులకు ప్రాధాన్యం



చేవెళ్ల మార్చి 14 (వుదయం): చేవెళ్ల నియోజకవర్గంలోని మున్సిపాలిటీ పరిధిలోని కార్యాలయం మరియు మొయినాబాద్ కార్యాలయాలలో నిర్వహించిన బడ్జెట్ సమావేశాలలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మున్సిపాలిటీ బడ్జెట్ అంచనాలను సమావేశంలో ఆమోదించినట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు చెప్పారు. పట్టణాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఈద్గా లో జరుగుతున్న ఏర్పాట్ల పర్యవేక్షణ...

– మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



మెట్ పల్లి మార్చి 14 (వుదయం విలేఖరి) రాబోయే రంజాన్ పండుగ సందర్భంగా మెట్పల్లి ఈద్గాలో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు అనంతరం చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ గతంలో కంటే ఈసారి రంజాన్ సందర్భంగా ఈద్గా వద్ద పనులు కోసం అధిక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు అనంతరం మైనారిటీ నాయకులు మాట్లాడుతూ ఈసారి నిధులు అధికంగా మంజూరు చేయించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు చైర్మన్ మైలారం లింబాద్రి పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాజా అజీమ్ మాసుల ప్రవీణ్ రెబ్బసి మహేష్ మొకిమ్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రయిన్ లతీఫ్ ఇంతియాజ్ సమ్ము పసి మహమ్మద్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థిని జయశ్రీకి లాప్టాప్ ను వితరణగా అందించిన చెరుకూరు వెంకటేశ్వరరావు.సి.వి.ఆర్.



మధిర మార్చి 14, వుదయం ప్రతినిధి, ఖమ్మం జిల్లా మధిర మండలం మాటూరు పేట గ్రామానికి చెందిన ముదిగొండ వెంకటనారాయణ కుమార్తె ముదిగొండ జయశ్రీ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం అభ్యసిస్తుండగా మడుపల్లి గ్రామ వాస్తవ్యులు, హైదరాబాదులో సివిఆర్ చిట్స్ అధినేత చెరుకూరు వెంకటేశ్వరరావు (సివిఆర్) వితరణతో డెల్ కంపెనీ లాప్టాప్ ను బహుకరించారు. గత కార్తీక మాసంలో మధిర మున్నూరు కాపు వన సమారాధన కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు దనిశెట్టి భాస్కరరావు అభ్యర్థన మేరకు రూ 36000 విలువచేసే లాప్టాప్ ను సివిఆర్ బహుకరించగా నీలం వెంకటేశ్వరరావు చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ సభ్యులు, బంధువులు,శ్రేయోభిలాషులు సివిఆర్ చిట్స్ అధినేత సివిఆర్ ను అభినందిస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూసా కోటేశ్వరరావు,శాఖమూడి రంగారావు,ధనిశెట్టి శ్రీనివాసరావు,ధనిశెట్టి భాస్కరరావు,మిక్కినేని కృష్ణ, పసుపులేటి శ్రీనివాసరావు,గుర్రం సురేష్,శంకర శెట్టి సాయి,తోట నరసింహారావు,కొలగాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాల నీ ఎమ్మెల్యేకు వినతి



వెల్దండ మార్చి 14 (వు దయం ప్రతినిధి) వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని మండల వడ్డెర సంఘం నాయకులు శనివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు వడ్డెర కులస్తులకు రాష్ట్ర బడ్జెట్లో ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు కార్యక్రమంలో గండికోట రాజు, వేముల కుమార్, మల్లేశ్వరి, జ్యోతి, వెంకటేష్, శేఖర్. శంకర్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

# బొడ్రాయి పండుగ నిర్వహించోద్దని వినతి




**వెల్దండ, వుదయం**

మే 3,4,5,6 తేదిలలో పెద్దాపూర్ గ్రామంలో ఆచారాలకు విరుద్ధంగా ఏకపక్షంగా తలపెట్టిన బొడ్రాయి పండుగను నిర్వహించోద్దని మాదిగ మేరత్లు,యువకులు గ్రామ కార్యదర్శి సైదమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాదిగ మేతర్లు,యువకులు మాట్లాడుతూ గ్రామంలో మాదిగల పోషమ్మ దేవాలయ నిర్మాణం పూర్తి అయినా వెంటనే బొడ్రాయి పండుగను నిర్వహించాలని కోరినప్పటికీ గ్రామ ఆచారాలకు, సాంప్రదాయాలకు విరుద్ధంగా మాదిగ కులాన్ని అవమానించే రీతిలో గ్రామంలో కొంతమంది అగ్రకుల రెడ్డి,బిసి వర్గాల నాయకులు ప్రేరేపించి ఈ బొడ్రాయి పండుగను నిర్వహించి దళిత వర్గాల ప్రజలను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారని గ్రామ మాదిగలు ఆరోపించారు. మాదిగలను అవమానించే కుట్రలు మానుకొని బొడ్రాయి పండుగను వాయిదా వేసి మాదిగల పోశమ్మ దేవాలయం నిర్మాణానికి అవకాశం కల్పించాలని లేని పక్షంలో మాదిగ మేతర్లు లేని బొడ్రాయి పండుగను బహిష్కరించి,మాదిగ ఆత్మ గౌరవ సభలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాదిగ సంఘం నాయకులు,మేతర్లు పోలే రాజు, కాటిక రమేష్, తక్కళ్ళపల్లి జగన్,కాటిక సహదేవా,పోలే రాజేష్, తక్కళ్ళపల్లి మహేష్,పోలే సురేష్,కాటిక సురేష్,పోలే అయోధ్య,కాటిక జంగయ్య,కొప్పు వెంకటేష్,ఊర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# భూముల ఆక్రమణ రహదారి మూసివేతపై ఆగ్రహం

## చైర్మన్ కమిషనర్ను కలిసి విజ్ఞప్తి చేసిన కురుమ సంఘం నాయకులు

**జిన్నారం, వుదయం**



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్లు 678, 679 680 681 682 683 684 694 695 696 697 698 699 లలో గల భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించినట్లు కురుమ సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తో పాటు మున్సిపల్ కమిషనర్ను ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ వ్యవహారంపై చైర్మన్ కుమార్ గౌడ్ తో కలిసి మున్సిపల్ కమిషనర్ దశరథ్ కు చర్యలు తీసుకోవాలని కోరారు. భూములను ఆక్రమించడమే కాకుండా పాటి రైతులు ఉపయోగించే రహదారిని సైతం కంచవేసి మూసివేయడంతో పశువులు మేతకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు వాపోయారు. తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు దారి లేక నాన్న ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని రైతులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కోట్ల విలువ చేసే ఆస్తులుగా భావించి ఆక్రమణాల పేరిట ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్ కురుమ సంఘం అధ్యక్షుడు భాస్కర్ నాయకులు మల్లేష్ ప్రసాద్ నర్సింలు సుధాకర్ యాదగిరి శ్రీనివాస్ రెడ్డి ఆంజనేయులు యాదవ్ రైతు సంఘం నాయకులు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

## డీఈవో ఎస్.రాజు

**కామారెడ్డి, వుదయం:**

శనివారం నుండి మొదలైన పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.రాజు తెలిపారు. కామారెడ్డి జిల్లా పరిధిలో నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లాలో మొత్తం 13,154 మంది విద్యార్థులు పరీక్షలకు కేటాయించబడగా, అందులో 13,117 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, 37 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చెప్పారు. పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సాఫీగా నిర్వహించబడ్డాయని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు.

# మాసానిపల్లిలో శ్రీశక్తి భవన నిర్మాణ పనులకు శ్రీకారం



**నాగిరెడ్డిపేట్/వుదయం**

నాగిరెడ్డిపేట మండలంలోని మాసానిపల్లి గ్రామంలో శ్రీశక్తి భవన నిర్మాణ పనులను శనివారం గ్రామ సర్పంచ్ పెద్దపట్లోళ్ల సునంద కిషన్ రెడ్డి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునంద కిషన్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి శ్రీశక్తి భవనాలను మంజూరు చేయడం ఆనందకరమని తెలిపారు. ఇప్పటివరకు మహిళా సంఘాలకు ప్రత్యేక భవనాలు లేకపోవడంతో గ్రామాల్లోని ఇతర ప్రభుత్వ భవనాల్లో కార్యకలాపాలు నిర్వహించాల్సి వచ్చేదని, ఇప్పుడు శ్రీశక్తి భవనాల నిర్మాణంతో ఆ సమస్యలు తొలగిపోతాయని అన్నారు. మహిళా సంఘాల తరపున తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో మాసానిపల్లి గ్రామానికి శ్రీశక్తి భవనం మంజూరు కావడం గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గావ్వ, పంచాయతీ కార్యదర్శి సుభాష్ రెడ్డి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద సౌకర్యాలు ఏర్పాట్లు పూర్తి – జిల్లా విద్యాశాఖ అధికారి

**మహబూబాబాద్, వుదయం :**

జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం రోజున ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి వి.రాజేశ్వర్ తెలిపారు. జిల్లాలోని 45 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో రెగ్యులర్ 8147 మంది విద్యార్థులు అలాట్మెంట్ కాగా 8141 మంది విద్యార్థులు హాజరయ్యారు. 06 మంది విద్యార్థులు గైహాజరయ్యారు (ప్రైవేట్ ) వన్స్ ఫెయిల్డ్ లో 04 మంది విద్యార్థులు అలాట్మెంట్ కాగా 03 మంది విద్యార్థులు హాజరయ్యారు ఒక్కరు గైహాజరయ్యారు పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు, ప్రశ్నాపత్రాల భద్రత, పరీక్షల నిర్వహణలో పూర్తి జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. కేంద్రాల వద్ద పోలీస్ భద్రత, తాగునీరు, విద్యుత్, ప్రథమ చికిత్స వంటి ఏర్పాట్లు కూడా చేయబడ్డాయని వివరించారు.పరీక్షా కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ మూడు టీములు 20 సెంటర్లను తనిఖీ చేశారు. జిల్లా విద్యా శాఖ అధికారి వి. రాజేశ్వర్. 06 సెంటర్లను Acge మందుల శ్రీరాములు 05 సెంటర్లను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలురాయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు. జిల్లాలోని అన్ని కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

**నిర్మల్, వుదయం**



రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో, నిర్మల్ రూరల్ ఏరియా లోని మేధా మోడల్ స్కూల్, పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును ఎస్పీ,తనిఖీ చేసి, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 BNS సెక్షన్ పక్కగా అమల్లో ఉండేలా చూడాలని, అనవసరంగా గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది సహకరించాలని ఆదేశించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,ఐపీఎస్ ఆకాంక్షించారు.ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,ఐపీఎస్ తో పాటు, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు కృష్ణ, సమ్మయ్య,ఎస్ఐ లింబాద్రి, తదితరులు ఉన్నారు.

# రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన శివ కళ్యాణికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్

**కోదాడ, వుదయం**





కోదాడ మండలం రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన శ్రీ కాలతిరిపి పాపయ్య, అంజమ్మ దంపతుల కుమార్తె కాలతిరిపి శివ కళ్యాణికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగంలోని ప్రొఫెసర్ నాయుడు అశోక్ పర్యవేక్షణలో "Homeless in Homeland: Mapping and Citizenship Rights – A Comprehensive Study on Adivasi Internally Displaced People in Telangana" అనే అంశంపై శివ కళ్యాణి చేసిన పరిశోధనకు గాను యూనివర్సిటీ ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసింది.ఈ సందర్భంగా తన చదువుకు ఎల్లప్పుడూ అండగా నిలిచిన తల్లిదండ్రులు కాలతిరిపి పాపయ్య, అంజమ్మ గార్లకు, అలాగే అన్నయ్యలు రాజశేఖర్, నాగమల్లేష్లకు శివ కళ్యాణి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం సాధించి సమాజానికి సేవ చేయాలని తన లక్ష్యమని శివ కళ్యాణి తెలిపారు.

# నిర్మల్ పట్టణ వాసులకు వేసవినోదం

**నిర్మల్ రూరల్, వుదయం**



ఎండలు మండిపోతున్న వేళ, వేసవి తాపం నుండి సేదతీరాలనుకునే నిర్మల్ జిల్లా ప్రజలకు ఒక శుభవార్త సెలవుల్లో వినోదం కోసం ఇకపై వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించి హైదరాబాద్, విశాఖపట్నం వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. మన నిర్మల్ పట్టణ శివారులోనే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నిర్మల్వండర్లా వాటల్ వర్క్ ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. స్థానిక యువ పారిశ్రామికవేత్తలు, మిత్రులు కలిసి సుమారు ఆరు ఎకరాల భారీ విస్తీర్ణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దారు.

**అత్యాధునిక హంగులతో – పక్కా భద్రత..**

నిర్మల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్వాహకులు ఈ ప్రాజెక్ట్ విశేషాలను వెల్లడించారు. పిల్లల కోసం ప్రత్యేక ప్లే జోన్లు, సాహసోపేతమైన వాటర్ సైడ్లు, ఫ్యామిలీట్ పూల్స్, రెయిన్ డ్యాన్స్ వంటి సౌకర్యాలతో దీనిని నిర్మించినట్లు తెలిపారు. కేవలం వినోదమే కాకుండా, పర్యాటకుల భద్రతకు పెద్దపేట వేస్తూ నిష్ణాతులైన లైఫ్ గార్డులను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ పాదుకు సంబంధించి ప్రభుత్వం నుండి పొందవలసిన అన్ని రకాల అనుమతులు, ఫైర్ సేఫ్టీ, ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇప్పటికే తీసుకున్నామనిస్పష్టం చేశారు.

**పర్యాటక రంగానికి కొత్త ఊపు..**

నిర్మల్ జిల్లాలో పర్యాటక రంగా న్ని సరికొత్త పుంతలు తొక్కించాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ వాటర్ పార్క్ స్థానికులకు వినోదాన్ని పంచడమే కాకుండా ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరుస్తుందని నిర్వాహకులు తెలిపారు, పర్యాటకులు సేదతీరడానికి అధుజనతనమైన లాక్ గదులు, నాణ్యమైన ఆహారం అందించే రెస్టారెంట్, విశాలమైన పార్కింగ్ సదుపాయాలను ఇక్కడ కల్పించారు. అదిలాబాద్, నిజామా బాద్ జిల్లాల నుండి వచ్చే సందర్శకులకు కూడా ఇదిప్రధాన ఆకర్షణగా నిలవనుందని, త్వరలోనే మరి న్ని సాహస క్రీడలను కూడా అందుబాటులోకి తీసుకువ స్తామని వారు వివరించారు.

**14న ప్రారంభోత్సవం..**

నిర్మల్ జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో మారుమోగేలా చేయాలనే సంకల్పంతో అదుగు వేసిన నిర్వాహ కులు, ఈ నెల 15న ఈ నాటకర్ పార్కు ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. నిర్మల్ పరిసర ప్రాంతాల వారికి ఇది ఒక గొప్ప పిక్నిక్ స్పాట్ గా మారుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. తక్కువ ఖర్చుతో కలిసి అహ్లాదకరంగా గడపడానికి నిర్మల్ వండర్లా సరైన వేదిక అని వారు పిలుపునిచ్చారు. ప్రవేశ రుసుము సామాన్యులకు అందుబాటులో ఉండేలా నిర్ణయిం చామని ప్రారంభోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నా మని నిర్వాహకులు పేర్కొన్నారు. నిర్మల్ వండర్లా సృష్టికర్తలు డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి నూకల గురు ప్రసాద్, గంగిశెట్టి ప్రవీణ్ కుమార్, ఆర్కిటెక్ట్ జాదవ్, మార్కెటింగ్ మేనేజర్ కత్తికిరణ్, హరిహర ఈవెంట్ సాయి, డైరెక్టర్ అడివర్ల రాజు, హరికృష్ణ పాల్గొన్నారు.

# కుదురుపల్లి గ్రామంలో దోమల నివారణ చర్యలు



**జయశంకర్ భూపాలపల్లి, వుదయం**

మహాదేవపూర్ మండలం కుదురుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో దోమల నివారణకు చర్యలు చేపట్టారు. శనివారం గ్రామంలోని వీధులలో పంచాయతీ సిబ్బంది ఫాగింగ్ చేశారు.గ్రామంలోని ఆయా గల్లీలో ఫాగింగ్ తో దోమల నివారణ చర్యలు తీసుకున్నారు. దోమలు ఉన్న ప్రాంతాలను గుర్తించి నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామనిసర్పంచ్తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మురికి నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికసిబ్బంది ఉన్నారు.

# త్రాగునీటి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి



**జయశంకర్ భూపాలపల్లి, వుదయం**

త్రాగునీటి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని చంద్రుపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఆలం స్వర్ణలత శ్రవణ్ మహాదేవపూర్ ఎంపీడీవోకు శనివారం వినతి పత్రాన్ని అందించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం అనంతరం వారు ఎంపీడీవో ను కలిసి గ్రామం లో గత రెండు సంవత్సరాలనుండి అసంపూర్తిగా ఉన్న పాత బోరింగ్ ను మరమ్మత్తుల పనులు నిర్వహించి తాగునీటి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక సర్పంచ్ మరియు పంచాయతీ సెక్రటరీ కి పలుమార్లు విన్న వించిన ఫలితం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి కాలం కావున త్రాగు నీటి సమస్య ఉందని తొందరగా బోరింగ్ రిపేర్ చేపించి నీటి సమస్య తీర్చగలరని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమం లో పలువురు చంద్రుపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# థర్డ్ పార్టీ అప్లికేషన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, వుదయం:**



భారతదేశంలో సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు మితిమీరి అమాయకులను మోసం చేస్తున్న సందర్భంలో ప్రజలు పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. అప్రమత్తతోనే, అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమని జిల్లాలోని సైబర్ బృందాలచే ప్రతి పోలీస్ స్టేషన్ల వారిగా నూతనంగా ఏర్పాటు చేయబడిన "ఖాకి కిడ్స్" అనే కార్యక్రమంలో ద్వారా పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ సైబర్ నేరగాళ్లు మోసగిస్తున్న తీరు ప్రస్తుత సమాజంలో ప్రజలు మోసపోతున్న సందర్భాలపై వివరణను అందించారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930కు సంప్రదించాలని, లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని, గంటలోపు ఫిర్యాదు చేసిన వారి నగదు తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. సమాజంలో ముఖ్యంగా థర్డ్ పార్టీ అప్లికేషన్లను వినియోగిస్తూ మొబైల్ ఫోన్లో వాటికి పూర్తిగా అనుమతులను ఇవ్వడం వల్ల మొబైల్ ఫోన్ డాటా అనేది చోరీకి గురవుతుందని, దానివల్ల సామాన్య ప్రజల వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లి బ్లాక్ మెయిల్ కి పాల్పడే అవకాశం ఉన్నందున థర్డ్ పార్టీ అప్లికేషన్లు వినియోగాన్ని నిరోధించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని వెబ్సైట్లను అప్లికేషన్లను ఇన్స్టాల్ చేసుకోకుండా ఉండాలని తెలిపారు. ఈ అప్లికేషన్లలో ముఖ్యంగా లోన్ ఆప్స్, ఏపీకె ఫైల్స్ ఉంటాయని తెలిపారు. అదేవిధంగా సోషల్ మీడియా నందు జాబ్ ఫ్రాడ్, వర్క్ ఫ్రం హోం, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బిజినెస్ ఫ్రాడ్, ఏఐ ఆధారిత వీడియో మెసేజ్ లతో సందేశాలతో కూడిన ఫ్రాడ్, కస్టమర్ కేర్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాంటివి నూతన సమాజంలో ప్రస్తుతం చలామణిలో ఉన్న నేరాలు వీటిని వల్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు వస్తాయని అత్యాశ చూపి మోసగాళ్లు అమాయకులను, యువత ను, విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేస్తుంటారని తెలిపారు. సమా జంలో అధికారుల పేరుతో మోసం చేసే ప్రయత్నం, అధికారి పేరుతో డబ్బులు పంపాలనే ప్రయత్నం సైబర్ నేరగాళ్లు చేస్తుంటారని బాధితులు ఎలాంటి వాటిని నమ్మకుండా నిర్భయంగా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భాంగా జిల్లాలో నమోదైన పలు సైబర్ క్రైమ్ వివరాల ను ఎస్పి వివారించారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఒక బాధితుడి మై ఫినో బ్యాంక్ ఆప్ ద్వారా 5500 థర్డ్ పార్టీ అప్లికేషన్లను వినియోగించడం వల్ల పోగొట్టుకోవడం జరిగింద ని , అదేవిధాంగ ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఒక మహిళకు ఇంస్టాగ్రామ్ నందు పార్ట్ టైం జాబ్ అంటూ చిన్న మొత్తాల్లో ఇన్వెస్ట్ చేసి ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని మహిళ వద్దనుండి 17300 రూపాయలను మోసం చేయడం జరిగిందన్నారు. నాగ్పూర్ కు చెందిన మహిళకు ఫోన్ ద్వారా మాయమాటలు చెప్పిన కేటుగాళ్లు మహిళ అకౌంట్ నుండి దాదాపు 70 వేల రూపాయలను మోసం చేయడం జరిగింద ని, నేరడిగొండకు సంబంధించిన వ్యక్తికి ఎస్బిఐ నుండి ఫోన్ చేస్తున్నా మీ ట్రాన్సాక్షన్ లేట్ అయింది మీ అకౌంట్ కు సంబంధించిన వివరాలు తెలియజేయగలరు అంటూ నమ్మించగా బాధితుడు వివరాలు చెప్పడంతో 50 వేల రూపాయలను మోసపోవడం జరిగింద ని వివరించారు. నేరేడిగొండ మహిళ స్క్రీన్ షేరింగ్ ద్వారా మోసగాళ్ల చేతిలో మోసపోయి దాదాపు లక్ష రూపాయలు మోసపోవడం జరిగిందన్నారు.

# భద్రాది రాముని వద్దకు చేరిన గోటి తలంబ్రాలు

**ఖానాపురం, వుదయం:**



మండల కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో గత మూడు నెలలుగా భక్తులు గోటితో వలసిన తలంబ్రాలను శుక్రవారం సీతారామ చంద్రస్వామి ఆలయంలో ఆలయ అర్చక స్వామి పర్వతపు శివప్రసాద్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ అర్చక స్వామి భక్తులు భద్రాచలం వెళ్లి భద్రాది రామయ్యకుసీతమ్మకు గోటితో వలసిన తలంబ్రాలను అర్చక స్వాములకు అందించి భద్రాది రాముని దర్శనం చేసుకున్నట్లు ఆలయ అర్చక స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వామి మాట్లాడుతూ గత మూడు నెలలుగా గ్రామంలోని ఆలయంలో గోటితో వలసిన తలంబ్రాలను సీతారామచంద్రస్వామి కళ్యాణం కోసం భద్రాచలం తీసుకువెళ్లి భద్రాది రాముని సన్నిధిలో తలంబ్రాలను ఆలయ అర్చక స్వాములకు అందజేసినట్లు తెలుపుతూ, భద్రాది రాముని వద్ద గోటితో వలసిన తలంబ్రాలకు ప్రత్యేక పూజలు అనంతరం తిరిగి మరల శ్రీరామనవమి, సీతారామచంద్రస్వామి కళ్యాణం వరకు భద్రాది నుంచి మన ఆలయానికి తలంబ్రాలను ఆలయ అర్చక స్వాములు పంపిస్తారని అర్చక స్వామి తెలిపారు. భద్రాద్రి రాముని వద్దకు ఆలయ అర్చక స్వామి తోపాటు గోటితో వలసిన తలంబ్రాల భక్తులు తదితరులు తరలి వెళ్లినట్లు ఆలయ అర్చక స్వామి తెలిపారు.

# మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణతో మొక్కలు నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

**చెన్నరావుపేట, వుదయం**



చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ మౌనిక దంపతుల అబ్బాయిలు అర్జున్ ఆదిత్య అమ్మాయి అక్షర వారి జన్మదినామ పురస్కరించుకొని నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య పర్యావరణం పరిరక్షణ కొరకు పచ్చని చెట్లు పెరిగి మంచి వాతావరణం అందించాలన్న ఉద్దేశంతో సైనికుడు చింతకింది శివకృష్ణ ఇంటి ఆవరణంలో మారేడు నేరేడు ఉసిరి గణపాల మొక్కలను నాటించి పిల్లలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ సైనికుడు శివకృష్ణ మాట్లాడుతూ నల్లగొండ సమ్మయ్య మా ఇంటికి రావడం చాలా ఆనందంగా ఉంది. మా ముగ్గురు పిల్లల జన్మదిన సందర్భంగా మాతో మొక్కలను నాటించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు చేయడం యువతకు ఆదర్శంగా ఉంటుంది. ఇతని సేవ దేశానికి ఆదర్శనీయమని సమ్మ య్యను అభినందించారు.

# టెన్త్ క్లాస్ పరీక్షలు విద్యార్థులకు సూచనలు తెలుపుతున్న డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మల్లం నవీన్

**నర్సంపేట, వుదయం**



టెన్త్ క్లాస్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా ఉపాధ్యాయులు మరియు విద్యా నిపుణులు ప్రభుత్వ కాలేజీప్రిన్సిపాల్ మల్లం నవీన్ విద్యార్థులకు పలు ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాం తంగా పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు కనీసం అరగంట ముందు గా చేరుకోవాలని తెలిపారు. హాల్ టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని చెప్పారు. ప్రశ్నా పత్రాన్ని పూర్తిగా చదివి అర్థం చేసుకుని సమాధానాలు రాయాలని సూచించారు. సమ యాన్ని సరిగ్గా వినియోగించుకోవడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. ముందుగా బాగా తెలిసిన ప్రశ్నలకు సమాధానాలు రాసి తరువాత మిగతా ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అనుమానాలు ఉంటే వెంటనే ఇన్విజిలేటర్ ను సంప్రదించాలని చెప్పారు. విద్యార్థులు పరీ క్షల సమయంలో ఎలాంటి టెన్షన్ పడ కుండా ధైర్యంగా ఉండాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు ప్రోత్సాహం ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థుల అభిప్రాయాలు కొంతమంది విద్యార్థులు మాట్లాడుతూ ఏడా ది పాటు బాగా చదివామని, పరీక్షలను ధైర్యంగా రాస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ మంచి ఫలితాలు సాధిస్తామని ఆశా భావం వ్యక్తంచేశారు. ఈరోజు మొదటి పరీక్ష తెలుగు పరీక్ష చాలా బాగా రాశామని విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పథకాలపై మూడు రోజులపాటు సెమినార్

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం**



హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 25,డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ కేంద్రంలో ఈ నెల 16,17,18 మూడు రోజులపాటు ప్రభుత్వ పథకాలపై (వర్క్ షాప్) సెమినార్ నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎన్జీవోల పాత్ర ఉన్నందున యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ క్యాంపియన్ తెలంగాణ ద్వారా ఆర్టీఐ కాటారం డివిజన్ ఇంచార్జి,భూపాలపల్లి జిల్లా కోకన్వీర్ చింతల కుమార్ యాదవ్, కు ఆహ్వా నం అందుకున్నారు. మూడు రోజులపాటు నిర్వహించే సెమినార్ కు ఎంపికైనట్లుగా రాష్ట్ర ఆర్గనైజర్ యం. వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్ షాప్ ప్యాకల్టీలచే నిర్వహించునట్లుగా తెలిపారు.

# మారుమూల ప్రాంతాల ప్రజలకు న్యాయం




## రెండు కొత్త 'మొబైల్ లోక్ అదాలత్' వ్యాన్ల ప్రారంభం

**వరంగల్, మార్చి 14 (వుదయం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు న్యాయ సేవలను విస్తరించడమే లక్ష్యంగా, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (TSLSA) కొత్తగా కొనుగోలు చేసిన రెండు మొబైల్ లోక్ అదాలత్ వ్యాన్లను (మల్టీయుటిలిటీ వాహనాలు) సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ నాథ్ శనివారం హైదరాబాద్ లోని నోవాటెల్‌లో ప్రారంభించారు. ఈ విషయాన్ని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ ప్రకటనలో వెల్లడించారు.ఈ మొబైల్ వ్యాన్ల ప్రత్యేకతలు, ఉపయోగాలు:

ఉచిత న్యాయ సహాయం: పేదలకు, బలహీన వర్గాలకు ఎటువంటి ఖర్చు లేకుండా చట్టపరమైన సలహాలు అందించడం. గ్రామీణ ప్రాంతాల్లో చట్టపరమైన అక్షరాస్యతను పెంపొందించడం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం.త్వరితగతిన పరిష్కారాలు: మొబైల్ లోక్ అదాలత్‌ల ద్వారా వివాదాలను సామరస్య పూర్వకంగా, వేగంగా పరిష్కరించడం. మారుమూల ప్రాంత బాధితులు న్యాయవాదులను సంప్రదించడానికి ఈ వాహనాల్లో వీడియో కాన్ఫరెన్సింగ్ సౌకర్యం కలదు. షార్ట్ ఫిల్మ్‌ల ద్వారా చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం.ముఖ్య అతిథులుగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి.సామ్ కోషి, జస్టిస్ కె. లక్ష్మణ్, సభ్య కార్యదర్శి సిహెచ్. పంచాక్షరి మరియు ఇతర న్యాయ ప్రముఖులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4 వ్యాన్లు ఉండగా, కొత్తగా వచ్చిన ఈ వాహనాలు జిల్లాల వారీగా రొటేషన్ పద్ధతిలో సేవలందిస్తాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.



# ముస్మి గ్రామంలో 'సిసి' కెమెరాలు

**నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి -ఎస్సై రాజ్‌కుమార్**

**కొత్తగూడ, మార్చి 14(వుదయం ప్రతినిధి ):** నేర రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా కొత్తగూడ మండలంలోని ముస్మి గ్రామంలో ముందడుగు పడింది. ముస్మి గ్రామ సర్పంచ్ బానోత్ దేవేందర్ ప్రత్యేక సహకారంతో గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద రెండు సిసి (సీసీ ) కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని శనివారం స్థానిక పోలీసు అధికారుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగూడ ఎస్సై రాజ్‌కుమార్ మాట్లాడుతూ, ఆధునిక కాలంలో నేరాల అదుపునకు సాంకేతికత ఎంతో అవసరమని అన్నారు. సిసి కెమెరాలు పోలీసులకు 'మూడవ కన్ను' లాంటివని, ఇవి నిరంతరం నిఘా ఉంచడం ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామస్తులు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వీధుల్లో, కూడళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తుల కదలికలను కనిపెట్టడానికి, దొంగతనాలు జరగకుండా నివారించడానికి ఈ నిఘా వ్యవస్థ ఎంతో దోహదపడుతుందని వివరించారు.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని, ఏదైనా అనుమానాస్పద సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.గ్రామ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ముస్మి గ్రామ సర్పంచ్ బానోత్ దేవేందర్ ని ఎస్సై రాజ్‌కుమార్ ఈ సందర్భంగా అభినందించారు .ఈ కార్యక్రమంలోపోలీస్ సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్యాస్ బాట్లింగ్ ప్లాంట్ యూనిట్ తనిఖీ



– జిల్లా అదనపు కలెక్టర్ రవి

**కమలాపూర్, మార్చి 14 (వుదయం ప్రతినిధి) :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ఉన్న ఎల్పిజి గ్యాస్ బాట్లింగ్ ప్లాంట్ యూనిట్ ను జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి శనివారం రోజున సాయంత్రం తనిఖీ చేశారు. ఎల్పిజి గ్యాస్ బాట్లింగ్ ప్లాంట్ కు సంబంధించిన రికార్డులను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు. నిర్వహణకు సంబంధించిన పలు వివరాలను ప్లాంట్ అధికారులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి మాట్లాడుతూ ఎల్పిజి గ్యాస్ కొరత జిల్లాలో లేదని తెలిపారు. గ్యాస్ బుకింగ్ చేసుకున్న గృహ వినియోగదారులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని వినియోగదారులు ప్రజలు నమ్మొద్దని కోరారు. ఈ సందర్భంగా జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, డిటి సదానందం, తదితరులు ఉన్నారు.

**ఎంజెపి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ**

కమలాపూర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్ షెడ్డు ను పరిశీలించి విద్యార్థులకు చేస్తున్న వంటలను గురించి అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంట గ్యాస్ నిల్వల గురించి ఆరా తీశారు. విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను పరిశీలించారు.

# ఎల్పీజీ సిలిండర్ల సరఫరాలో కొరత లేదు




జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, మార్చి 14 (వుదయం జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో ఎల్పీజీ సిలిండర్ల సరఫరా విషయంలో ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ స్పష్టతనిచ్చిందని పేర్కొన్నారు. కొంతమంది వినియోగదారులు సిలిండర్ల కొరత వచ్చే అవకాశం ఉందని భావించి ముందుగానే ఎల్పీజీ సిలిండర్లుబుక్చేసుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. అయితే ఇది కేవలం అపోహ మాత్రమేనని చెప్పారు.గృహ వినియోగఎల్పీజీ సిలిండర్లసరఫరా సాధారణంగా సగటున 2.5 రోజులలోపే జరుగుతోందని తెలిపారు.వినియోగదారులు భయ పడాల్సిన అవసరం లేదని, ముందుగానే బుకింగ్ చేయడం లేదా సిలిండర్లను నిల్వ ఉంచడం అవసరం లేదని సూచించారు.ప్రజలు ఎలాంటి అపోహలకు లోనవకుండా సాధారణ విధానంలోనే ఎల్పీజీ సిలిండర్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# లింగమూర్తి భౌతిక దేహానికి నివాళులు



**హసన్ పర్తి, మార్చి 14 (వుదయం ప్రతినిధి) :** హనమకొండ కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ లింగమూర్తి అనారోగ్యంతో మరణించగా శనివారం రోజున భీమారం లోని బ్యాంకు కాలనీలో వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుపరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే వెంటస్థానిక కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, కొంక హరిబాబు కాంగ్రెస్ చిర్ర రాము, చింత రమేష్, కేయూ వీసీ మెంబర్ చిర్ర రాజు, మాజీ ఎస్ డి ఎల్ సి డైరెక్టర్ దినేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.





